పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక



# “అమిత్ షా” క్షమాపణ చెప్పాలి





అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

అంబేద్కర్ పుణ్యఫలమే నేడు నీకు కేంద్ర హోం మంత్రి వచ్చింది

– అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య

**మేడిపల్లి, పద్మక్రాంతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 305వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, డాక్టర్ అంబేద్కర్ పుణ్యమా అని గుజరాత్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పదవులు చేపట్టిన విషయాన్ని అమిత్ షా గుర్తు తీసుకోవాలని, అమిత్ షా వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని, తక్షణమే ప్రధానమంత్రి జోక్యం చేసుకొని అమిత్ షా పై తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా భారతీయులందరికీ తక్షణమే అమిత్ షా క్షమాపణ చెప్పాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు, బండారి సాయి, ఏసు రాజు, కంచ సతీష్, వై శ్రీనివాస్, సవరపు బయన్న, బందారం త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పరుగులు పెడుతున్న “బోడుప్పల్”






సాయి మారుతి నగర్లో సూచిక బోర్డులు ప్రారంభించిన మేయర్ అజయ్ యాదవ్

**మేడిపల్లి ,పద్మక్రాంతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలోని సాయి మారుతి నగర్లో రోడ్ నెంబర్ సూచిక బోర్డుల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, ఫెడరేషన్ అధ్యక్షులు రాపోలు రాములు, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్, 7వ డివిజన్ ఇంచార్జ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి హరినాథ్ రెడ్డి, ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ ఫెడరేషన్ అధ్యక్షులు లింకన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత పాలకులు బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, నూతన పాలకవర్గం ఏర్పడిన వెంటనే ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతుందని అదే స్ఫూర్తితో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని మేయర్ అజయ్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తూ తనదైన ముద్ర వేసుకుంటున్న మేయర్ అజయ్ యాదవ్ కు అలాగే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని డివిజన్ ఇంచార్జ్ బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి హరినాథ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి మారుతి నగర్ అధ్యక్షులు రాంబాబు, జనరల్ సెక్రెటరీ చందు, ట్రెజరర్ మల్లేష్ గాయత్రీ నగర్ కాలనీ ఫేస్ వన్ అధ్యక్షులు లింగరాజు, జనరల్ సెక్రెటరీ మధు యాదవ్, న్యూ సాయి మారుతి నగర్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ, మాజీ అధ్యక్షులు నర్సింగ్ రావు, సాయి మారుతి నగర్ కాలనీవాసులు శ్యామ్, సోమన్న, నర్సిరెడ్డి, సంతోష్ రెడ్డి ,మల్లేష్ యాదగిరి, మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామికి నివాళి.



**రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 22, పద్మక్రాంతి ప్రతినిధి :** కేంద్ర మాజీ మంత్రి దివంగత జి.వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య నివాళులర్పించారు. పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, బోధనా, బోధనేతర సిబ్బంది, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు.

## శ్రీనివాసన్ రామానుజన్ జయంతి వేడుకలు

గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహణ



**పద్మక్రాంతి, డిసెంబర్ 22, మిడ్జిల్:** జడ్చర్ల మండల కేంద్రంలోని ఎక్సలెన్షియ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలల్లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు, స్పీచ్ ,టాలెంట్ టెస్ట్ లను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు డాక్టర్ శివ జగదీష్ మాట్లాడుతూ.. రామానుజన్ జీవితం మరియు గణిత రంగంలో సాధించిన విజయాలను పురస్కరించుకుని 2012లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించడంతో ఈ దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాల వల్ల నిరుపేదల ఆరోగ్యాలు పదిలం



కందుకూరు మాజీ జడ్పీటిసి బొక్క జంగారెడ్డి.

సంతానం లేమీ మహిళలకు కొండేటిలో ఉచిత పరీక్షలు.

కొండేటి హస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన.




**మహేశ్వరం, డిసెంబర్ 22,(పద్మక్రాంతి ప్రతినిధి):** కొండేటి ఆస్పత్రి ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు సద్వినియోగం చేసుకోవడం ఆనందంగా ఉందని కందుకూరు మాజీ జడ్పీటిసి బొక్క జంగారెడ్డి తెలిపారు. కందుకూరులో కొండేటి హాస్పిటల్స్ (తుక్కుగూడ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి భారీ స్పందన లభించింది. నిత్య జీవితంలో నిరుపేదలు వారి ఆరోగ్యాలపై దృష్టి సారించకపోవడంతో అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. ఈలాంటి ఆస్పత్రులు సేవాదృక్పథంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వారి ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయని భావించారు.

**నిరుపేదలకు వైద్యం చేయడం మా భాధ్యత: కొండేటి**

నిరుపేదలకు వైద్య పరీక్షలు అందించడం తమ బాధ్యతని కొండేటి హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కొండేటి. మల్లయ్య తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల వైద్య పరీక్షలు సామాన్య ధరల్లో వైద్య పరీక్షలు అందిస్తున్నామని తెలిపారు. కొండేటి సూపర్ స్పిపాలిటె హస్పిటల్ లో ప్రతి శుక్రవారం గైనకాలజి, సంతాన లేమికి ఉచితంగా ఒపీ సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రతి సోమవారం బిపి, హైపర్ టెన్షన్, షుగర్, థైరాయిడ్ లకు కూడ ఉచితంగా ఒపి సౌకర్యం అందజేస్తామని చెప్పారు. తమ వద్ద అన్ని వైద్య పరిక్షలపై 20% శాతం డిస్కౌంట్ సదుపాయం కూడా కల్పిస్తున్నామని సూచించారు. ఈ అవకాశాలను తుక్కుగూడ వరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. హాస్పిటల్ పరీక్షల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 8919964849, 040-27137777, 040-27061111 వివరాలు అడిగి తెలుసుకోవచ్చన్నారు. ఈ వైద్య శిబిరంలో మహిళలు, గర్భిణి స్త్రీలు సంతాన లేమితో బాధ పడుతున్న దంపతులకు ప్రసూతి, గైనకాలజిస్ట్ ఇన్ఫరిలిటీ స్పెషలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్ ఉపోనియా డా. కె.సౌమ్యశ్రీని సంప్రదించడంతో పరీక్షలు చేశారు. మధుమేహం(షుగర్), బి.పి, థైరాయిడ్ వంటి వ్యాధులకు ఎంబీబీఎస్, ఎండీ. డయాబెటాలజిస్ట్ కె.ఆర్. డా. ప్రమోద్ కుమార్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ వెంకటస్వామి ( కాకా) వర్ధంతి వేడుకలు



**రామకృష్ణాపూర్ డిసెంబర్ 22 (పద్మక్రాంతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ అజీజ్, మహంకాళి శ్రీనివాస్ లు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 3 సార్లు ఎమ్మెల్యేగా, 7 సార్లు ఎంపీగా కొనసాగార అని దళిత జాతిలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కార్మికులకు కనీస వేతనాలు జీవన భద్రత కోసం పోరాడి విజయం సాధించారని అన్నారు. తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశంలో ఉద్యోగ విరమణ పొందిన వారికి పింఛన్ విధానాన్ని తీసుకొచ్చారని, దళిత సామాజిక వర్గాలకు ఇండ్లు లేని సమయంలో హైదరాబాదులో దాదాపు 70 వేల కుటుంబాలకు గుడిసెలు వేయించిన ఘనత కాకా అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనకరాజు, బత్తుల వేణు, మల్లేష్, నక్క శ్రీనివాస్, సత్యపాల్, సత్తయ్య, లింగయ్య, గొల్ల మల్లేష్, బోనగిరి రవీందర్, సంపత్, రమేష్, యాదగిరి, నల్లూరి రాజు, రామ్ సాయి, భాస్కర్, సారయ్య, రాములు, మహిళ కౌన్సిలర్ పార్వతి విజయ, నాయకురాళ్ళు సునీత, సౌజన్య, రవళి, పద్మ, లలితా తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనఘా దత్త వ్రత మహోత్సవం



**పద్మక్రాంతి, డిసెంబర్ 22, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):** సంగారెడ్డి మండలం ఫసల్ వాది లోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో 23వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 2,400 మంది మహిళలతో అనఘాదత్త వ్రత మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు ఫసల్ వాదిలోని ఆశ్రమంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్రత కార్యక్రమాన్ని మొదటిసారిగా సంగారెడ్డి లోనే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వ్రతంలో పాల్గొనే మహిళలు ఉదయం 8:30 గంటల వరకు ఆశ్రమానికి చేరుకోవాలని సూచించారు. వ్రతం ద్వారా మానసిక, వాచిక, శారీరక పాపములు తొలగిపోయి కోరికలు నెరవేరుతాయని తెలిపారు. సమావేశంలో విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్, కృష్ణమూర్తి, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

## అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలి



**పద్మక్రాంతి, డిసెంబర్ 22, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, ఆయన పదవికి రాజీనామా చెయ్యాలని టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్ పేరు ఎత్తకుండా దేవుణ్ణి స్మరించాలని అమిత్ షా అనడం బాధాకరం అన్నారు. కుల మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని తీసుకువచ్చి అంబేద్కర్ అందరికి మేలు చేశారని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా పదవుల్లో ఉన్నారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. కుల, మతాల మధ్యన చిచ్చు పెట్టే వారెవరు ప్రజాపాలన చేసే వారెవరో ప్రజలకు తెలుసునన్నారు. నిన్న, మొన్న రాజకీయాల్లోకి వచ్చి అంబేద్కర్ ఆశయాలను తుడిపివేసే ధోరణిలో వెళ్తున్నారని ఆయన ఆశయాలను తుడిచివేయడానికి వారెవ్వరిని ప్రశ్నించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గొప్పదని అమిత్ షా క్షమాపణలు చెప్పేవరకు పోరాటం ఆగదన్నారు. ఈ పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశం లో రాంరెడ్డి, ప్రభు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కబేలాలకు తరలిస్తున్న పశువుల పట్టివేత...





**చింతపల్లి. డిసెంబర్ 22 పద్మక్రాంతి:** మల్లేపల్లి నుండి హైదరాబాదుకు రెండు వాహనాలలో ఆదివారం సాయంత్రం చింతపల్లి పోలీసులు రోడ్డుపై వాహనాలను తనిఖీ చేస్తుండగా TSO6UA8158 నెంబర్ గల మహేంద్ర బొలెరో గూడ్స్ వాహనంలో,TS31T6905 అశోక్ లీ ల్యాండ్ వాహనాలలో హైదరాబాదులోని కబేలాలకు అక్రమంగా తరలిస్తున్న 12 పశువులను లేగ దూడలను చింతపల్లి పోలీస్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. యాదయ్య పేర్కొన్నారు. పట్టుకున్న పశువులను నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ గ్రామంలోని గురునానక్ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



**పద్మక్రాంతి డిసెంబర్22(చేవెళ్ల- ప్రతినిధి):** మొయినాబాద్ మండలం సురంగల్ గ్రామంలో ఈగ సాయి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మహాపడి ఇరుముడి పూజ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీపీసీసి నాయకులు షాబాద్ దర్శన్,చేవెళ్ల మాజీ జడ్పీటీసీ పూలపల్లి కృష్ణా రెడ్డి,ముడిమ్యాల పిఏసిఎస్ చేర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి,చేవెళ్ల ఏఎంసీ చేర్మెన్ పెంటయ్య, ఏఎంసీ వైస్ చేర్మెన్ బేగరి రాములు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు,సన్నిదనం గురు స్వామి కొంగరి రవీందర్ రెడ్డి, సన్ని దనం గురు స్వామి అవుసుల శేఖర్ చారి,సురంగల్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి,సురంగల్ మాజీ ఎంపీటీసీ ఈగ రమాదేవి రవీందర్ రెడ్డి, సురంగల్ మాజీ సర్పంచ్ గడ్డం లావణ్య అంజి రెడ్డి,సురంగల్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు నిర్థుల మహేందర్ రెడ్డి, సురంగల్ మాజీ సర్పంచ్ అవుసుల లావణ్యభాస్కర్ చారి, సురంగల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్తపల్లి విక్రమ్ రెడ్డి,యాలాల గౌతమ్ రెడ్డి, కొత్తపల్లి వెంకట్ రెడ్డి, ఉప్పరి మధు, కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు నిర్థుల విగ్నేశ్వర్ రెడ్డి,కమ్మరి యాద గిరిచారి,ఈగ మహేందర్ రెడ్డి స్వామి,చాకలి యాదయ్య స్వామి, సోమ జ్ఞానేశ్వర్ స్వామి, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని: ఎస్ ఎఫ్ఐ డిమాండ్






**పద్మక్రాంతి డిసెంబర్22(చేవెళ్ల-ప్రతినిధి):** గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షులు చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మొయినాబాద్ మండల పరిధిలోని వివిధ గురుకుల పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నాయకుల బృందం సందర్శించి హాస్టల్ విద్యార్థులు సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చరణ్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి కొంతమంది విద్యార్థులు అనారోగ్యాల పాలై చనిపోయిన పరిస్థితి నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలను పరిశీలించామన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు నాణ్యమైనటువంటి వంట పదార్థాలు అందించాలని, అలాగే పరిశుభ్రమైన కూరగాయలు సరఫరా చేయాలని, వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గురుకుల పాఠశాల పై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉంచాలని అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, సాయి గౌడ్, ప్రదీప్ ,రాహుల్,విష్ణు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.



**పద్మక్రాంతి, డిసెంబర్ 22, మిడ్జిల్:** పట్టణంలోని ఎంబి చర్చ్, కావేరమ్మ పేటలోని చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిల్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యేసుక్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని, ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో అందరం పయనించాలని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిష్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జ్యోతి, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వివాహాది శుభకార్యంలో పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.



**పద్మక్రాంతి,డిసెంబర్ 22, మిడ్జిల్ :** జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని ప్రేమ్ రంగా గార్డెన్ లో మాజీ సర్పంచ్ చింతకాయల పెంటయ్య మనుమరాలు వివాహ వేడుకలకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమిత్ షాను కేంద్ర హెూంమంత్రి పదవికి అనర్హుడు!






**భారత ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాల్సిందే**

**అమిత్ షా పై మోడీ తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**– బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్, రాపోలు రాములు**

**మేడిపల్లి, పద్మక్రాంతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘాల సమైక్య ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు ఆధ్వర్యంలో పార్లమెంట్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బోడుప్పల్ ఫెడరేషన్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు "నిరసన ర్యాలీ"ని నిర్వహించడం నిర్వహించారు. అమిత్ షా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగం పితామహుడు,ప్రపంచ మేధావి అంబేద్కర్ ని కించ పరిచేలా మాట్లాడడం దురదృష్టకరమని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే భారత ప్రజలకు ఓటు హక్కు లభించిందని, అదే ఓటుతో గెలిచి నేడు హెూం మంత్రి స్థాయికి ఎదిగిన అమిత్ షా బాధ్యతారహిత్యంగా మాట్లాడడం సిగ్గుచేటని రాపోలు రాములు మండిపడ్డారు. తక్షణమే నరేంద్ర మోడీ అమిత్ షాను మంత్రి పదవి నుండి, బిజెపి పార్టీ నుండి భర్తరఫ్ చేయాలని, భారత ప్రజలకు అమిత్ షా,బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,అధ్యక్షులు అబ్రహం లింకన్,ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి,కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్,అడ్వైజర్స్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మ బొమ్మకు రమేష్, ఫెడరేషన్ సభ్యులు ఎస్సార్ దానం,సైదులు ,కృష్ణ మూర్తి, నర్సింహులుఎర్ర యాదగిరి,చిలుక భాస్కర్, కట్కం రాజేష్,చంద్ర మౌళి, ఎండి ఆజంఖాన్, ఇద్దరు ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# ధ్యాన మహాయాగంకు పోటెత్తిన భక్తులు





**రెండో రోజు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు.**

**తెలంగాణతో వివిధ రాష్ట్రాల నుంచి హాజరు**

**31వ తేదీ వరకు వేడుకలు.**





**రంగారెడ్డి జిల్లా , డిసెంబర్ 22, (పద్మక్రాంతి ప్రతినిధి) :** ప్రతీజీ ధ్యాన మహాయాగం వేడుకలకు రెండో రోజు ఆదివారం భక్తులు, జనం భారీగా తరలివచ్చారు. కడ్తాల్ మండలం అనాస్పల్లి గ్రామంలోని మహేశ్వర మహా పిరమిడ్ కైలాసపురి కేంద్రంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమైన వేడుకలు 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి భక్తులు హాజరయ్యారు. ఆదివారం సెలవు రోజు కావడంతో దాదాపు 20 వేల మంది వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. పిరమిడ్ లో భక్తులు ధ్యానం నిర్వహించారు. ఈసందర్భంగా ధ్యాన గురువులు పలు అంశాలను భక్తులనుదేశించి హితబోధ చేశారు. ఇక్కడ భక్తులు, సందర్శకుల కోసం వివిధ స్టాళ్లు ఏర్పాటు చేసి తినుబండారాలు, చేనేత వస్త్రాలు, మెడిటేషన్, పుస్తకాలు, సామగ్రిని అందుబాటులో ఉంచారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఉచిత భోజనాలు అందించారు. అలాగే విద్యార్థులు, చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా పలువురు కళాకారులను నిర్వాహకులు సన్మానించారు.

## శ్రీ అరవింద కాలనీ"జై భజరంగ్ దళ్ యూత్"

# అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు





**మేయర్ ,డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ ను కలిసిన అసోసియేషన్ సభ్యులు**

**నూతన కమిటీని సన్మానించిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్**

**మేడిపల్లి, పద్మక్రాంతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ పరిధిలోని శ్రీ అరవింద కాలనీలో కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,శ్రీ అరవింద కాలనీ నూతన అధ్యక్షుడు తోటా రామ్ శేఖర్, కాలనీ పెద్దల సమక్షంలో "జై బజరంగ్ దళ్ యూత్ అసోసియేషన్" కమిటీని ఎన్నుకున్నారు. జై బజరంగ్ దళ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుగా గణేష్ జోషి,ఉపాధ్యక్షులుగా ఊర్సుల శ్రీనివాస్,భీష్మాచారి,ప్రధాన కార్యదర్శి రుత్విక్ దిద్ది,కోశాధికారి నరసింహ రెడ్డి,జాయింట్ సెక్రటరీలు అనుదీప్, రవికాంత్,శ్రీకాంత్,సెక్రెటరీ నవీన్ భాను యాదవ్ ఇతర అసోసియేషన్ సభ్యులు మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ నూతన అసోసియేషన్ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడల్లో రాణించి చైతన్య భారతి హై స్కూల్ విద్యార్థులను సన్మానం.

**ప్రభుత్వ పాఠశాలలో అవగాహన సదస్సులో పాల్గొన్న సినీ నిర్మాత ప్రదీప్ కుమార్.**





**చైతన్య భారతి హై స్కూల్, మిడ్జిల్ కరస్పాండ్ వై. రాజేందర్ రెడ్డి.**

**పద్మక్రాంతి ,డిసెంబర్ 22, మిడ్జిల్ :** చైతన్య భారతి హై స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక, క్రీడా రంగాలలో రాణించడం ఆనందంగా ఉందని సినీ నిర్మాత ప్రదీప్ కుమార్ కొనియాడారు. చేయూత వ్యవస్థాపక వై. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10 వ విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సినీ యాక్టర్, ప్రొడ్యూసర్, రచయిత ప్రముఖ వక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువులోని శ్రద్ధ, ఎలా ముందుకు సాగాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ప్రస్తుతం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులు సంపాదించాలని, స్కూలుకు, మండలానికి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు భరతనాట్యం ప్రదర్శింపజేశారు. ఈ సందర్భంగా చైతన్య భారతి హై స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..తమ పాఠశాలలో విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాలలో రాణించేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. క్రమశిక్షణ, మంచి అలవాటు, మేధాశక్తి పెంపొందించేలా దృష్టి సారిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ చైతన్య భారతి హై స్కూల్ విద్యార్థులు వివిధ క్రీడలలో సాధించిన పథకాలను మెచ్చుకొని, సినీ నిర్మాత ప్రదీప్ కుమార్ విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తంగళ్లే జ్యోతి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్యశాఖ అధికారి, వీరితోపాటు మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ఎస్సై తో పాటు చైతన్య భారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ రెడ్డి, వివిధ స్కూళ్ల విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్, గ్రామ యువకులు, పాల్గొన్నారు.

